వ్యక్తిని ప్రతిక్షణం గిట్టిక ఎప్పుడు. మంచి ప్రావిధంగా ప్రాణం పోయడానికైతే ఎల్లప్పుడూ సాగే యుద్ధం అర్థంలేని దేనాకి ఏమైన, ఎన్ని ఎట్టి ప్రాణం కాపాడడానికి ఎన్ని మార్గాలు ఎంతటి అయినా సాహసిస్తుందినేది మాత్రం నిజం.

---

**ఉషాదేవి** ఒడిలోనుంచి భానుడు కళ్లు నులుముకొంటూ లేస్తున్నాడు. ఆ నాడికిరణాల వలన ఎప్పుడువెలుగు వస్తోంది. జాబిల్లితో పోయి పిరా ఎగిరే ఉంది. చలికాలం కావడం చేత రాత్రంతా కురిసిన మంచు బిందువులు ఎప్పిక బంగారుపైన సూటి కిరణాలవలన తళ తళ మెరుస్తున్నాయి. లోకబాంధవుని కిరణాలు గుడిసెలో ఉండగానే మల్లి లేచి కూర్చుంది. బిడ్డలు ఇంకా లేవలేదు. చలికి బాధపడదారని గోనెగుడ్డ వాళ్లపైన బాగా కప్పింది.

రాత్రి అన్నం లేదు. మల్లి, యిద్దరు బిడ్డలు ఆకలితో రాత్రి నిద్రించారు. బిడ్డలు మళ్లీ ఇప్పుడు లేస్తారు. తినడానికేమీ లేదు. మల్లి మనస్సు ఎంతో దుఃఖం ఉప్పొంగుతున్నది. ముఖంలో జీవకళ నశించిపోయింది. అన్నంలేని ఆమె శరీరం చిక్కిపోయింది. చెంపలు పాలిపోయినవి. కన్నులు లోతుకు పోయినవి. పెదిమలు నల్లబడినవి. ఇక బిడ్డల సంగతి చెప్పనేల. ఆహారం లేనిదాని వలన వారికి మానవ స్వరూపమే వికసించలేదు. తల్లి ఉదరంనుంచి బయటపడినప్పటినుంచీ దరిద్రదేవతే వాళ్ల కగుపించింది. బాల్యంలో బాగా తిని నవనవ లాడవలసిన శరీరాలు మృత్పిండాలవలె ఎండిపోయినవి. దరిద్రదేవత ఇంట్లో విలయతాండవం చేస్తున్నది. కట్టుకోను బట్టలు లేవు. చినిగి శిథిలావస్థలోనున్నవి వారి గుడ్డలు. తైలసంస్కారం లేని నల్లని వెంట్రుకలు రంగు మారినవి. కడుపులు వెన్నంటుకు పోయినవి. వారి

# మాతృదేవోభవ

## బాపనపల్లె అర్జునయ్య



ఆకారం చూస్తే ఎవరికైనా దయామృతం స్రవిస్తుంది. వీరందరినీ చూచి గుడిసె బోసి నవ్వు నవ్వేలా ఉంది.

మల్లికి పెళ్లయి నాలుగేళ్లయింది. ఇద్దరు బిడ్డలు. ఇద్దరూ మగవారే. వారికి నాన్న లేడు. అంటే చనిపోలేదు. దరిద్రదేవతా తాండవం చూచి ఏనాడో ఇంటికి దూరమైనాడు. అప్పటి నుంచీ మల్లి తన సంతానాన్ని చిప్పమెత్తి సాకుతున్నది.

మల్లి వయస్సు ఇరువయి రెండేళ్లు. ఆమె

దరిద్రంతో అల్లాడినా, యవ్వనం తొణికిస లాడుతున్నది. రూపవతి. కాని ఎంత అందమైనా దారిద్ర్యంతో తరించగలదా? ఎంత రూపవతి అయినా, ఆమె ఇప్పుడు భిక్షుకి. అందరూ ఆమెను భిక్షగాళ్ళలో జమకడతారు.

ఉదయమే లేవడం మల్లి మొదటి పని. ఊరంతా భిక్షమెత్తటం రెండో పని. కొందరు ధాన్యమిస్తారు. మరికొందరు అన్నం పెడతారు. ఈమె వెళ్ళేవరకు యింటివద్ద పిల్లలు ఎదురు తెన్నులు చూస్తారు. ఒక్కొక్క రోజు తల్లి కోసం వేచి వేచి వేసారి అట్లే నిద్రిస్తారు. వట్టి కడుపులతో పడుకొన్న రోజు లెన్నో ఉన్నాయి. మల్లి ఎంత అందగత్తె అయినా, అడుక్కుతినే టప్పుడు అందరికీ జాలి వేస్తుంది. వీరి గుడిసె రామాపురానికి ఒక ఫర్లాంగులో ఉంది. అది పల్లె కాదు, పట్టణమూ కాదు. చాలవరకు అందరూ ధనవంతులే.

ఆ రోజు పిల్లలు నిద్రనుంచి లేవలేదు. మల్లి బయలుదేరింది భిక్షానికి.

అదొక అందమైన భవనం. ఇంటి వసారాలో ఎవరో ఇద్దరు అందమైన స్త్రీలు నిలబడి ఉన్నారు. మల్లి అప్పటికి వెళ్ళింది. మల్లి ముఖంలోని దీనత్వాన్ని ఆ స్త్రీలు చూడకపోలేదు. మల్లి రెండు మెట్లెక్కింది. ఈమె అడక్క ముందే, "వెళ్ళు! ఏమి లేదు! పోయిరా!" అన్నది ఒక కంఠం.

ఆ పలుకులు మల్లికి ములుకులైనవి.

"అమ్మా! రాత్రంతా అన్నం లేదు. బియ్య మైనా, చద్ది అయినా సరే! మీ కాళ్ళు మ్రొక్కు తాను" అంది మల్లి, వస్తున్న దుఃఖాన్ని అణుచు కొంటూ.

"ఏమీ లేదు. పొమ్మంటే!" మరొక కంఠం.

"తల్లీ! అన్నంలేక నా యిద్దరు బిడ్డలూ మల మల మాడుతున్నారు. రాత్రంతా అన్నం లేదమ్మా. మీకు పుణ్యముంటుంది" అన్నది మల్లి చేతిలో గిన్నె చూపిస్తూ.

"నీకు బిడ్డలు కూడానా! సిగ్గు లేదూ, చెప్పుకో డానికి? అలాంటిదానికి పెళ్ళి ఎందుకు చేసు కున్నావు? పోతావా, లేకపోతే గెంటించమం టావా?" అన్నది ఒక స్త్రీ.

మల్లి ఒళ్ళు నిలువునా కంపించింది. మాన వత్వం లేని మానవు లనుకొంది. తోటి స్త్రీ పడే బాధను చూడలేని స్త్రీజాతి అజ్ఞానానికి అలమటించింది మల్లి. ఆమె కను కొలకులలో నీళ్ళు నిండాయి.

మల్లి మెల్లగా వెను దిరిగింది. ఎక్కడా భిక్షం దొరకలేదు. తిరిగి తిరిగి కాళ్ళు నలు పెక్కినవి. నడవడానికి శక్తి లేదు. ఉత్త చేతు లతో ఇంటికెళ్ళి, వాళ్ళ ముఖ మెలా చూడను— అనుకొంది.

ఆమెకు కళ్ళు తిరుగుతున్నాయి. శరీరం సోలి పోతున్నది. మెల్లగా యిల్లు చేరుకొంది. పిల్లలు ఆశగా గిన్నె చూశారు. నైరాశ్యమే వాళ్ళకు దక్కింది. పిల్లల ముఖాలు వికసించలేదు, అమ్మను గట్టిగా పట్టుకున్నారు. కడుపులో ప్రేవులు అవులిస్తున్నాయి. ఎలుకలు నాట్యం చేస్తున్నాయి. అందరి ముఖాలలో దరిద్రం బాగా కన్పడుతున్నది. చినిగిన పాతగుడ్డలు పర చింది మల్లి. ఇద్దరినీ పరుండబెట్టింది. తాను మేను వాల్చింది. చిన్నపిల్లవాడు "అమ్మా! ఆకలి" అంటున్నాడు. ఆ పలుకులు, దీనమైన చూపులు ఆమె కడుపులో కెలికేస్తున్నవి. "లేదులే, నాన్నా! మళ్లీ తెస్తాలే బువ్వ" అని ఓదార్చింది.

గుడిసె తలుపు మూసి ఉంది. గుడిసె అంతా నిశ్శబ్దం ఆవరించింది. బయటి గాలి హోరున తలుపు సందుల్లో దూరి చల్లగా లోనికి వస్తు న్నది. ఇంతలో ఎవరో తలుపు తట్టిన చప్పుడు. మల్లి మెల్లగా తలుపు తీసింది. ఎవరో స్త్రీ ఒక పెద్ద బుట్టతో లోనికి వచ్చింది. కూర్చుంది. ఆమె పేరు మాలిక. బహదూర్‌గారింట్లో పని మనిషి. బహదూరొక గొప్ప సేఠ్. ధనికుడు. అతని భవనమే లక్ష రూపాయలు చేస్తుంది.

"ఇదిగోమ్మా! ఈ బుట్టలో ధాన్యం. మీ కిమ్మన్నారు సేటు" అంది మాలిక.

"అక్కర్లేదు" అంది మల్లి దుఃఖంతో.

"మల్లి, ఎవరైనా వద్దంటారా, ఇట్టి అవ సాలంతో? నీ ముఖం చూచి, సేటు స్వయంగా నీకిమ్మన్నారు" అన్నది మాలిక.

"నాకివ్వడంలో ఆయన ఉద్దేశ్యం?"

"అదంతా నీ కి పు డెం దు క మ్మా! వండి భోంచేయి. మళ్లీ మాట్లాడుకుందాము" అన్నది నవ్వుతూ మాలిక.

"ఊరక ఎవ్వరివ్వ రీకాలంలో. ఆ రహస్య మేంటో చెప్పు?" అడిగింది మల్లి ఆత్రంగా.

"అమ్మా, మల్లీ! నీవు పిల్లవు. ప్రపంచ జ్ఞానం సరిగా తెలియదు. నీ అందానికి సేటు మెచ్చుకొన్నారమ్మా! నీవు వీధిలో పోతూ ఉంటే చూశారట. నీ పతనిని అంగీకరించినట్లయితే నీ ముంగిట నవరత్నాలూ కురుస్తాయి. ఆ సేటు నీవాడే! ధనధాన్యాలు, భవనాలు నీకే! కలిసివచ్చిన అదృష్టాన్ని కాలదన్నుకోకు. నీ బిడ్డలు చూడు. చదువు లేదు, సంధ్య లేదు. నీ బిడ్డల భవిష్యత్తు ఎంత ఉజ్వలంగా ఉంటుందో ఆలోచించావా? ఆస్తి అంతా మీకే దక్కుతుంది. సేటు మిమ్ము లను ప్రేమించారట. నా మాట విను, తల్లీ, ఈరోజునుంచే రాజభోజనము తినవచ్చు" అంది మాలిక.

"మాలికా! ఆపు నీ మాటలు. వ్యభిచారి ననుకున్నావా, కులస్త్రీ ననుకున్నావా? కులస్త్రీ కాబట్టే అడుక్కుతింటున్నాను. నీ గింజలు ఏమీ వద్దు. కదులు బయటికి. ఇంటి ముంగిట భిక్ష వేయలేనివాళ్ళు అందం చూస్తానే పడి చస్తారు. ఛీ! మనుషుల బ్రతుకు! మీ సేటు పెళ్ళి చేసికోకూడదూ? కదులూ, బయటికి" అంది మల్లి గసపోస్తూ.

"మల్లీ! ఒక్కమాట......"

"ఒక్క మాటాలేదూ, రెండూ లేదు. బయ టకు పో" అని గింజల బుట్ట బయట పారేసింది


శ్రీ బాలాంజనేయ ప్రశ్న

సంతానము, భోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువుల మను ష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, విడిపోయినభార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను. రూ. 2 ఎం. ఒ. చేయండి. నెలలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ. 2 పూర్తి పేరు, బాబు వ్రాసిన టైము తెలిసిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,
10 వ లైను అరండల్‌పేట, గుంటూరు2.



ఉచితం



కాశ్మీరు శాలువ పెద్ద సైజుది తీసికొనండి ధర రు. 6—50, 2 శాలువలు రు. 12/— 3 శాలువలు రు. 17/—, 4 శాలువలు రు. 22/—పోస్టేజి అదనం.

గమనిక : మూడు శాలువలు కొన్నవారికి కొత్త సం. పాకెట్ డైరీ ఉచితం. 4 శాలువలు కొన్నవారికి ఒక బంగారునెక్లెసు మరియు ఇయర్ టాప్‌లు ఉచితము.

**MODELLA FABRICS**
**(A.P.V.) BAHADURGARH.**
(ఢిల్లీ సమీపమున)



నెల 1 కి రు. 300/-లు సంపాదించండి
బొమ్మలతో ట్రాన్సిస్టర్ రేడియో గైడు

మరమ్మతులకు సాయపడుటకు లేక సులభ పద్ధతులతో సెల్సుతో పనిచేయగల పోర్టబుల్ నిప్పుపెట్టె సైజు పాకెట్ ట్రాన్సిస్టర్ మరియు టేబిల్‌మోడల్ ట్రాన్సిస్టర్ రేడియోను 30/- లో స్వంతంగా తయారు చేసికొనుటకు అనువైన పూర్తిగైడు ఖరీదు రు. 4/—, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ రు. 4/—, పాటరన్‌ల, పువ్వుల, సీన్‌ల వగైరా సెలెక్టు చేయబడిన 250 డిజైన్లు గల ఎంబ్రాయిడరీ డిజైను పుస్తకం రు. 5/— 100 బొమ్మలతో వివాహ జీవితం రు. 5/— ప్రతి పుస్తకానికి పోస్టేజి రు. 1/— అదనము.

VANDANA BOOK DEPOT (AMT)
Rafatganj, Aligarh (U.P.)

మల్లి.

తలుపు గడియ పెట్టింది. ఏడుస్తూ కూర్చుంది. బిడ్డలుకూడా ఏడ్వసాగారు. దరిద్ర దేవతే ఆ యింట్లో ఏడ్చినట్లుంది. గుడిసె బోసిపోయింది. కాలం స్తంభించింది. ప్రకృతి మారింది.

సూర్యుడు విశాల శూన్యాకాశంలోకి ఎగ బ్రాకుతున్నాడు. అప్పుడప్పుడే మానవుల నావ రించిన చలికూడ లోకబాంధవుని వేడి కిరణాల వలన దూరమవుతూ ఉన్నది.

మల్లి ఇంటిలో మల్లి, ఆమె బిడ్డలు క్షుధాగ్నిలో పడి మలమల మాడిపోతున్నారు. మల్లి తన బిడ్డలను చూస్తున్నది. వారి ఆకలి బాధకు, దీనత్వానికి మల్లి క్రుంగి కృశించి పోతున్నది. దుఃఖాశ్రువులు రాత్రంతా స్రవించి, మల్లి చెంపలపైన చారలు గట్టినవి. ఇటువంటి అనాథలను భగవంతు డెందుకు సృష్టించాడా అని మల్లి ఎన్నోమార్లు అనుకొన్నది.

చిన్న పిల్లవాడు "అమ్మా!" అని పిలిచాడు. మల్లి ఆతురతగా కొడుకువైపు చూచింది. మాటలాడడానికి శక్తి లేదేమో తన కడుపువైపు చేయి చూపించాడు. మల్లి మనస్సు చివుక్కుమంది. పిల్లవాని ఉచ్ఛ్వాస నిశ్వాసాలుకూడ నీరసంగా ఉన్నవి. మల్లి యిపుడు ఏమి చేయుగలదు? చేతిలో నయేపైస లేదు. చిన్నప్రాణం అన్నము లేకుండా ఎంతసేపు ఉండగలడు? పెద్ద పిల్లవాడు తమ్ముని పరిస్థితి చూసి అమ్మను పట్టుకొని ఏడ్వసాగాడు. పిల్లవాని నోటినుంచి సొన కారుతున్నది. మల్లిలో అనేక భావాలు చెలరేగాయి. మాలిక మాటలు మనస్సులో మల్లి భరతనాట్యం చేయసాగాయి. బిడ్డ పరిస్థితి విషమంగా మారింది. ఆ కంటకప్రాయమైన పరిస్థితులలో • మల్లి కనుకొలకులనుంచి కన్నీరు మున్నీరుగా కారుతున్నది. బిడ్డను తన తొడపైన ఉంచుకొంది. బిడ్డ చెక్కిళ్ళు పాలిపోయినవి. మల్లి తన చేతితో పిల్లవాడి ఒళ్ళు తాకింది. ఒళ్ళు చల్లబడింది. పాదాలు పట్టిచూసింది. అవికూడ శీతలమై పోయినవి. మల్లి మనసు కూడ తపించసాగినది. గుండె జోరుగా కొట్టుకోసాగింది. పిల్లవాడు కళ్ళు మూసుకొన్నాడు. పిలిస్తే పలుకలేదు. మల్లికి భయమేసింది. ఏమేమో ఆలోచించింది. మల్లి మనస్సులో ఏదో మెరిసింది.


చిన్నబిడ్డను చంకలో పెట్టుకొంది. లేచి తలుపుతీసింది. జోరుగా వీధిలో నడవసాగింది. రెండవ కొడుకుకూడ ఆమెవెంటనే పోసాగాడు. గ్రామ స్త్రీలకు ఆమెను చూసేసరికి అప్పుడుద్భవించిందిదయ. అందరూ ఆత్రంగా చూస్తున్నారు, మల్లి ఎక్కడకు పోతుందో అని. కొందరు పిల్లలు హేళన చేయసాగారు. ఆమె సరాసరి వెళ్ళి సేఠ్ బహదూర్ ఇంటివద్ద ఆగింది. ఎవరూ బయట లేరు. లోనికి వెళ్ళింది. సేఠ్ లోపల తూగుటుయ్యాలపైన కూర్చున్నాడు. మల్లిని చూసేసరికి సేఠ్ ఉలిక్కిపడ్డాడు. తనను తానే నమ్మలేకపోయాడు. "మల్లీ!" అని దగ్గరకు వెళ్ళాడు. మల్లి కదలలేదు.

"మల్లీ!" అన్నాడు సేఠ్ సరస ధోరణిలో.

మల్లి చేతులలో ప్రాణముపోతున్న చిన్న ప్రాణం. మల్లి ప్రక్కన క్షుద్బాధతో నిలబడి ఉన్న మల్లి కొడుకు. మల్లి పలుకలేదు, కదలలేదు. తన ఇంటికి వచ్చిందని, తన అడియాస నెరవేరింది కదా అని సేఠ్ మల్లిని మనస్సులో అభినందించాడు. ప్రపంచంలో డబ్బుకు లొంగనిదేముందని మనస్సులోనే గర్వపడ్డాడు.

"మల్లీ, లోపలకు రా! ఈ విశాల భవనం నీదే! నేను నీవాడినే! నీవు నాదానివే" అన్నాడు సేఠ్ నవ్వుతూ.

మల్లి పలుకలేదు. తన చేతిలో ఉన్న బిడ్డను చూపింది. పక్కనున్న కొడుకును పట్టుకొంది. మల్లి కన్నులనుంచి కన్నీరు కారింది.



పర్వత శిఖరాలతో పోటీ ఫోటో—ఎల్. ఆర్. గ్రోవర్ (కొహాటక్)

సేఠ్‌కు ఆశ్చర్యం వేసింది. తను పెక్కుమార్లు పిలిచినా పలుకలేదు.

సేఠ్ పరిశీలనగా మల్లి చేతులలో ఉన్న బిడ్డను చూశాడు. నోటినుంచి బయటకి వస్తున్న నురుగు చూశాడు. అతని హృదయంలో ఏదో మెరిసింది. మనస్సు మంచుగడ్డలా కరిగిపోయింది. నిలబడి ఉన్న చిన్న పసికందును చూశాడు. వారి దుస్థితి చూశాడు. కన్నులు లోతుకుపోయి జీవచ్ఛవాల్లా ఉన్న వారి ఆకారాలు చూశాడు. మనస్సు ద్రవీభూతమైంది. వారి హైన్య పరిస్థితికి అతడు భయపడకపోలేదు. ఆమె పొందుకోసమే ఎందుకు ఆదరించాలి? వారి దుఃఖమయ జీవితాన్ని చూసి తాను రక్షింపగూడదా? తనకెన్ని లక్షల రూపాయలు లేవు? ఇన్ని ఆలోచనలు సేఠ్ మనో మండలంలో భరతనాట్యం చేశాయి. అతని ముఖవర్చస్సులో గాంభీర్యం తొణికిసలాడింది.

సేఠ్ మల్లి కన్నులు చూశాడు. ఆమె కనుదోయిలో అపూర్వమైన కాంతి మెరిసింది. ఆమె బిడ్డలను చూశాడు. ఆమె ముఖమండలం చూశాడు. ఆమె ముఖంలో మాతృత్వం విరాజమానంగా శోభిల్లింది. అతని కన్నుల కామె తీర్చిదిద్దిన మాతృమూర్తిలా కనిపించింది. మూర్తీభవించిన మాతృదేవతను చూచి అతని హృదయకుహరంలో గల రక్తం మాతృభావాలను ఆస్వాదించింది. అతని మనస్సు చలించింది. ఆమెను సమీపించాడు. ఆవేశంతో, ఉత్తేజకరంగా "మాతృదేవో భవ!" అని ఆమె కాళ్ళ ముంగల పడ్డాడు. ఆమె కనులనుంచి రెండు అశ్రుబిందువులు అతని తలపైన రాలినవి. పవిత్ర మాతృదేవ్యమృతబిందువులు పావన గంగలా అతనిని పవిత్రం చేశాయి. అజ్ఞాన జలధిలో అవస్థ పడుతున్న సేఠ్ మస్తిష్కం పునీతం చేశాయి.

సేఠ్ లేచాడు. బిడ్డనందుకొన్నాడు. అతని ముఖంలో వినయ విధేయతలు, పుత్ర లక్షణాలు ఒక్కసారిగా మెరిసినవి. ఆమెను లోపలికి రమ్మని తాను లోనికి వెళ్ళాడు. భవనమంతా చూపించి "ఇదంతా నీదే తల్లీ" అన్నాడు. అతని ముఖంలోని కామాంధకారం మాయమైంది. ఆమెను క్షమాపణ కోరేలా మరోసారి అతని ముఖం మెరిసింది.

ప్రేయసిగా మల్లిని పొంది తన సర్వస్వం సమర్పింపవలె ననుకొన్న సేఠ్ జ్ఞానోదయం పొంది మాతృదేవతగా మల్లిని ఆహ్వానించి తన యావదాస్తి అంకితం చేశాడు. అతడొక్క ఉత్కృష్టకార్యం చేసినవాడులా గాంభీర్యం దాల్చాడు.

ఇపుడు మల్లి ఒకరికి భిక్షం వేయగలదు. ★